www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 18, జనవరి 2025
పేజీలు: 04



## గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా.. మా దృష్టికి
# తీసుకురండి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పెద్ద వంగర ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 17:

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల క్యాంప్ కార్యాలయంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి.. మిగతా 2లో..





## ఎస్సీ వర్గీకరణ ప్రజాస్వామిక ఆకాంక్ష

- వ్యతిరేకుల కుట్రలను డప్పులతో ఎండగడతాం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 17:

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం న్యాయబద్ధమైందని, ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో మాదిగల సత్తా చాటుతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఫిబ్రవరి 7న మిగతా 2లో..

## గ్రామ పంచాయతీ భవనాలకు
# ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన

ఖిల్లా ఘణపురం మండలం ముందరి తండా, మల్కిమియాన్‌పల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

ఖిల్లా ఘణపురం మండలంలోని ముందరి తండా, మల్కిమియాన్‌పల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు 20 లక్షలతో ఈ గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఉండే విధంగా చూస్తామని గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడంతో గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన మిగతా 2లో..



## గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా
# మా దృష్టికి తీసుకురండి





(మొదటిపేజీ తరువాయి..)

ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా కృషి చేయాలని, ప్రజలలో పార్టీ బలం పెంచడం కోసం కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, పార్టీకి కష్టపడే కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు ఉండేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ
## ప్రజాస్వామిక ఆకాంక్ష

(మొదటిపేజీ తరువాయి..)

హైదరాబాదులో వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మందకృష్ణ డప్పు చేత పట్టుకొని కార్యకర్తలతో కదం తొక్కారు. అంబేద్కర్ విగ్రహం నుంచి పాల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్వాయి పాపన్న విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంతి భవనంలో నిర్వహించిన సమావేశంలో మందకృష్ణ మాట్లాడుతూ.. వర్గీకరణ అంశం తుది అంకానికి చేరుకుందని, ప్రభుత్వాలు దాన్ని అమలు చేసేందుకై లక్ష డప్పులతో ఫిబ్రవరి 7న ఆకాంక్షను చాటుతామని తెలిపారు. మాదిగల అతి పురాతన వాయిద్యమైన డప్పుతోనే జాతి సత్తాను ప్రపంచానికి తెలుపుతామని స్పష్టం చేశారు. 30ఏళ్ల ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయని అయినా వెనుదిరగకుండా పోరాడి అత్యున్నత న్యాయస్థానం నుంచి అనుకూలమైన తీర్పు తెప్పించుకున్నామని గుర్తు చేశారు. వంద డప్పులతో ప్రజల్లోకి వెళుతున్నామని, ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్కు తిరిగి వస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతోనే దీటైన సమాధానం చెబుతా మని ఆయన హెచ్చరించారు.

మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అడ్డంకులను ఎదుర్కొనడానికి 'వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల'తో మాదిగల మండే గుండెచప్పుళ్లను వినిపించడానికి శ్రీకారం చుట్టామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని, వారు వర్గీకరణకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్రెడ్డి దానిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రపంచంలో ఒక అంశంపై ఎక్కడా జరగని ఉద్యమం తెలుగు నేలపై జరిగిందని, అది ఎమ్మార్పీఎస్ ఘనత అని తెలిపారు. వర్గీకరణ న్యాయమైనదని అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, సామాజిక వర్గాలు ఒప్పుకున్నాయని తెలిపారు. నాటి రాష్ట్రపతి కే.ఆర్ నారాయణన్ నుంచి ప్రస్తుత ప్రధాని మోదీ వరకు అందరూ వర్గీకరణకు అనుకూలంగా నిలిచారని గుర్తు చేశారు. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం వల్ల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, ఈ తీర్పు వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని పలు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసేందుకు సిద్ధమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాదిగ ఉద్యోగ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమారపు ఐలయ్య, మహంకాళి బుచ్చయ్య, పాటమ్మ రాంబాబు, బరిగెల బాబు, నకిరకంటి కొమురయ్య, రాయి శెట్టి వెంకన్న, నకిరకంటి వెంకన్న, బచ్చలి వెంకన్న, వెల్తూరి పూర్ణచందర్, మంద యాకమల్లు, రాయి శెట్టి ఉపేందర్, బిక్షపతి సురేందర్ ఏర్పుల రమేష్ ఏర్పుల వెంకన్న గూడెల్లి రామచంద్రయ్య, రంజిత్ కుమార్, వెల్తూరు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం..

- విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడతాం..
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి చైతన్య-శ్రీను

పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జనవరి 17:



మండలంలోని 26 గ్రామాల ప్రజలకు త్వరలోనే ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి చైతన్య-శ్రీను దంపతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ కాలనీ మధ్యలో గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగపడేలా నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ సొంత ఖర్చులతో బోరు వేయించారు ఈసందర్భంగా సుంకరి చైతన్య శ్రీను దంపతులు మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలతో పాటు మండలంలోని 26 గ్రామాల ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని చెప్పారు. గతంలో సైతం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు 80 వేల రూపాయలు విలువచేసే ఆల్ ఇన్ వన్లు, పరీక్ష సామాగ్రిని, ప్రత్యేక తరగతుల నిర్వహణలో సాయంత్రం స్నాక్ అందించినట్లు తెలిపారు. వీటితో పాటుగా త్వరలోనే 1000 మంది వృద్ధులకు ఉచితంగా నాలుగు లక్షలు విలువచేసే దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, తాము సంపాదించిన వార్షిక ఆదాయంలో కొంత మొత్తం పేద ప్రజల కోసం వెచ్చిస్తామన్నారు. విద్యార్థులకు, వృద్ధులకు, గ్రామ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టను న్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకె పల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. సుంకరి చైతన్య శ్రీను దంపతులు పుట్టిన గడ్డ రుణం తీర్చు కోవడం కోసం వారు ఎంచుకున్న లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, తమకు తోచిన స్థాయిలో ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు లు బోనగిరి లింగమూర్తి,సుంకరి అంజయ్య, సుంకరి ప్రశాంత్ కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, మాజీ వార్డు సభ్యులు సుంకరి యాకయ్య శైలజ,సురారపు కృప నరేష్,చిలుక సరోజ సంపత్,ఊడుగు జయమ్మ కృష్ణస్వామి, ఊడుగు ప్రభాస్, ఊడుగు నవీన్, దర్శనాల శోభ, దర్శనాల వెన్నెల, గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలకు
# ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశాలను సమీక్షలను నిర్వహించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి సభ్యురాలు విజయలక్ష్మి, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, శ్యామరాజు, విజయ్ కుమార్, రాజు నాయక్,హర్య నాయక్ మండల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# సోలిపూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి

### -అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ మేజర్ గ్రామపంచాయతీనీ మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు. శుక్రవారం సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణానికి, తెలుగు వాడలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి, షాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల కింద పది లక్షల వ్యయంతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. పెద్దమందడి మండలంలోని వెల్టూరు, బలిజపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలను కూడా మండల కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు క్రీడా పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో భాగంగానే వనపర్తి నియోజకవర్గానికి కూడా ఒక క్రీడా పాఠశాల మంజూరు అయిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సోలిపూర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకట్రావు, నాయకులు సాయి చరణ్ రెడ్డి, సతీష్, ప్రకాష్, రవి నాయక్, భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు శుభవార్త

### -దీర్ఘకాలిక రుణాలకు ఓటీఎస్ అమలు
### -సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి ప్రాథమిక సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులకు శుభవార్త అందింది. రుణాలు తీసుకున్న రైతులు సంబంధిత సహకార బ్యాంకుకు డబ్బులు చెల్లించలేక ఎన్నో ఏళ్లుగా బకాయి పడ్డ దీర్ఘకాలిక రుణాలను ఏకకాలంలో చెల్లించేందుకు కేంద్ర సహకార బ్యాంకు నిర్ణయం తీసుకుందని సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2018 మార్చి 31 లోపు స్వల్ప దీర్ఘకాలిక రుణాలు తీసుకొని సకాలంలో వడ్డీలు చెల్లించని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బకాయి పడ్డ రైతులు పెద్దమందడి సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశం ఫిబ్రవరి 15 వరకు ఉంటుందన్నారు.

# అవినీతిపరులకు వీడుకోలు పలుకుదాం

### -స్వీపింగ్ మెషిన్ కు పూజలు చేసి నిరసన తెలిపిన ఐక్యవేదిక

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

వనపర్తి మునిసిపల్ పాలక పక్షంలో ఉండే కొందరు అవినీతిపరులకు త్వరలోనే ఘనంగా వీడ్కోలు పలుకుదామని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ ప్రాంగణంలో పాడుబడిన స్వీపింగ్ మెషిన్ కు పూజలు చేసి నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం 67 లక్షలు వెచ్చించి సెకండ్ హ్యాండ్ మెషిన్ తెచ్చి వనపర్తి లో ఒక్కరోజు కూడా రోడ్లు ఊడ్చలేదని విమర్శించారు. ప్రజలకు ఇంటి పన్ను, చెత్త పన్ను, నీటి పన్ను అంటూ పెద్ద ఎత్తున భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తు అవినీతికి పాల్పడుతున్న పట్టించుకునే అధికారులే లేరని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల అవినీతిపై అఖిలపక్ష ఐక్యవేదిక తరపున చాలాసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ దున్నపోతు మీద వర్షం కురిసిన విధంగా అధికారులు వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు. మరో వారం




పది రోజుల్లో పాలకమండలి పదవులు ఊడనుండడంతో వారికి పెద్ద ఎత్తున వీడ్కోలు పలుకుదామని వ్యంగ్యాస్త్రాలు చేశారు. కార్యక్రమంలో కొత్తగోళ్ల శంకర్, వెంకటేష్, గంధం భరత్, బొడ్డుపల్లి శంకర్, గౌనికాడి యాదయ్య, రాజకుమార్, రవి, శివకుమార్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సవరయ్య కుటుంబానికి ఆర్థిక సాయం


వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :



పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన తాటిపాముల సవరయ్య అనే వ్యక్తి వృద్ధాప్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్ ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా 5వేల ఆర్థిక సాయం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేసి సంతాపం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి పొలిటికల్ జెఎసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా అన్నెల రమేష్ సాగర్

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



బిసి పొలిటికల్ జెఎసి పెద్దమందడి మండల అధ్యక్షునిగా వెల్టూర్ గ్రామానికి చెందిన అన్నెల రమేష్ సాగర్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కొత్తకోట మండలం వడ్డెవాట గ్రామంలోని రాచాల వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ సాగర్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి మండల బాధ్యత అప్పజెప్పిన రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### దేవాలయ కమాన్ పనులు ప్రారంభం: జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 17:

కంటోన్మెంట్ ఆరో వార్డు సీతారాంపురం, సాయిబాబా కాలనీ లో శుక్రవారం శ్రీ వీరాంజనేయ శివ పంచాయతన ఆదిత్య నవగ్రహ దేవాలయ ఆలయ ఆర్చ్ (కమాన్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపన ప్రతాప్ ను శాలువాతో సత్కరించారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్, నాగ భూషణం, సాయిబాబా యాదవ్, నారాయణ, విగ్నేశ్, శ్రీనివాస్, నందమయ్య, బాల్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు





### క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్,తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 17**

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న మరియు క్యూ న్యూస్ %�డ% శనార్తి తెలంగాణ రిపోర్టర్ వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, మరియు అత్యవసర చికిత్స కోసం వచ్చిన రోగులకు తీన్మార్ మల్లన్న పేరు మీద పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, మరియు ఇతర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ గాడి పెల్లి యాకన్న మరియు క్యూ న్యూస్ రిపోర్టర్ వేర్పుల మహేష్ మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని, ప్రజలకు ధైర్యం ఇచ్చే శక్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు మద్దెల సురేష్, పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్, రాయపర్తి మండల అధ్యక్షుడు చెడిపాక సందీప్, రాయపర్తి మండల ఉపాధ్యక్షుడు చెడిపాక గణేష్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకాని మహేందర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం మహిళ విభాగం అధ్యక్షురాలు గుంటుక నవ్య ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, తీన్మార్ మల్లన్న అభిమానులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారితో గ్రామసభ

### ఇండ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లిస్తాము: ఎమ్మెల్యే శ్రీ గణేష్.

### ప్రజా ప్రయోజనాల ప్రకారమే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం: డిప్యూటీ కలెక్టర్.

### భూమికి మూడు రేట్లు వ్యాల్యూ, భూమికి బదులు భూమి ఇవ్వాలి: బాధితులు డిమాండ్.



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 17:**

ప్రజా ప్రయోజనాల ప్రకారమే ప్యారడైజ్ జంక్షన్ నుండి బోయిన్ పల్లి, డైరీఫామ్ రూట్ వరకు వెళ్లే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణలలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లిస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని, ఎమ్మెల్యే శ్రీ గణేష్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేష్ కుమార్ లు అన్నారు. ఇండ్లు కోల్పోతున్న బాధితులతో ప్రభుత్వ అధికారులు బోయిన్ పల్లిలోని సంజీవయ్య కమ్యూనిటీ హాల్ లో గ్రామసభ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్, డిప్యూటీ కలెక్టర్ రాజేష్ కుమార్ లు హాజరయ్యారు. మొదటగా స్థానిక ప్రజలు వారి సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు. నాలుగు తరాల నుండి ఇక్కడే నివసిస్తున్నామని, రైట్ కంపోజిషన్ అండ్ రెహబులిటేషన్ సెటిల్మెంట్ ట్రాన్స్పరెన్సీ 2013 చట్టం ప్రకారం దళితుల భూములు కోల్పోతే మూడు రేట్లు మార్కెట్ ధర కట్టించి, భూమికి బదులు భూమి ఇవ్వాలని వారు అధికారులకు విన్నవించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవదని, ముఖ్యమంత్రితో చర్చించి సబ్ రిజిస్టర్ సూచించిన మార్కెట్ ధర ప్రకారం, డిమాండ్ లో ఉన్న అంచనా ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ బాధితులకు హామీ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ లో ఒకే ఒక దళిత ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. తన నియోజకవర్గంలో దళితుల ఇండ్లు కోల్పోతే తను ఏ విధంగా దళితులకు న్యాయం చేస్తాడో అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. డిప్యూటీ కలెక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రజలందరి అభిప్రాయం మేరకే నిర్మాణ పనులు చేపడుతామని, మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, యాదయ్య, నరహరి, విజయ్, సంజీవయ్య నగర్ నగర్ కాలనీ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం అరుంధతి హాస్పిటల్ ఏర్పాటు

### లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

### మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

**ఫోకస్ న్యూస్, అల్వాల్ కంటోన్మెంట్ జనవరి 17:**

మల్కాజ్ గిరి నియోజకవర్గం ప్రజలు అరుంధతి హాస్పిటల్ సేవలను ఉపయోగించుకోవాలని, మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అల్వాల్, వెంకటాపురనికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి 4 లక్షల 94,500 విలువ గల చెక్కులను, 135వ డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు 50% సహాయమైన అందాలని ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు వైద్యం ఎంతో భారమైందని, కార్పొరేట్ స్థాయి వైద్యం పేద ప్రజలకు అందాలని లక్ష్యంతో, తన తల్లి పేరు మీద అరుంధతి హాస్పిటల్ ను ఏర్పాటు చేసి, ఆధునికమైన పరికరాలతో ఎలాంటి వైద్యమైన పూర్తిగా ఉచితంగా చేస్తున్నామని అన్నారు. అరుంధతి హాస్పిటల్ లో ఏలాంటి ఆపరేషన్స్ అయిన ఉచితంగా చేస్తున్నామని, ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శరణగిరి, రెహ్మత్ ఖాన్, సురేష్ రజక పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలనకు కృషి



### ఫిబ్రవరి 15 వరకు స్పెషల్ డ్రైవ్ చేపడుతాం

### ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 17**

గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు, ఉమ్మడి వరంగల్ జిల్లాను గుడుంబా రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్, తొర్రూరు ఇంచార్జ్ రాజేశుని ప్రవీణ్ తో కలిసి డిప్యూటీ కమిషనర్ మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు గుడుంబా నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగాలను సమన్వయం చేసుకొని ఫిబ్రవరి 15 వరకు ప్రత్యేక బృందాలతో డ్రైవ్ కొనసాగనుందని వెల్లడించారు. సిబ్బంది అంకితభావంతో, నిబద్ధతతో విధులు నిర్వహించి సారా నియంత్రణ లో మంచి ఫలితాలు తీసుకురావాలని ఆదేశించారు. సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడిపదార్థాల క్రయ, విక్రయాలు, రవాణా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సారా తయారీ కేంద్రాలు ఎక్కడున్నాయో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక సమాచారాన్ని సేకరించి దాడులు చేస్తామన్నారు. ఎఫ్ఐఆర్ నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు సీజర్ రిపోర్టు, అరెస్ట్, కేసు ప్రాపర్టీ వంటి అంశాలు చట్ట ప్రకారం జరుగుతాయన్నారు. గుడుంబా ప్రభావిత ప్రాంతాల్లో దాడులు నిర్వహించడంతోపాటు దానివల్ల కలిగే నష్టాలను వివరిస్తూ గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు. గుడుంబా తయారు చేసి అమ్మేవారు, గతంలో కేసుల్లో ఉన్నవారు, అనుమానం ఉన్న వారిని కూడా బైండోవర్ చేస్తామన్నారు.గత సంవత్సరం 495 మందిపై కేసు నమోదు చేశామని,33 టన్నుల నల్ల బెల్లం పట్టుకున్నామని,107 వాహనాలను సీజ్ చేశామని,283 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్ఐలు ఎం.రవళి రెడ్డి,ఎన్.శంకర్, తిరుపతి,బి.మధు,సిబ్బంది పాల్గొన్నారు.